వికట్లు
తంగా
మెడిన్
ప్ రెడ్డి
జయ



# బ్యాంక్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలి

## - లీడ్ బ్యాంకు మేనేజర్ జి.ఆంజనేయులు

**ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి**

ప్రతి ఒక్కరూ బ్యాంక్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఆర్థిక అక్షరాక్షత కార్యక్రమ నిర్వహణ సంస్థ విడ్స్ ఆధ్వర్యంలో జన సురక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లీడ్ బ్యాంకు మేనేజర్ జి.ఆంజనేయులు, స్థానిక ఎస్బిఐ మేనేజర్ హరిప్రసాద్ హాజరై ప్రసంగించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ జన సురక్ష పథకం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ బ్యాంకు లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని మరియు పి ఎం ఎస్బివై, పీఎం జెజెబివై, ఎపి వై.వంటి అనేక విషయాల మీద జన సురక్ష ప్రోగ్రాంలో విద్యార్థులకు వివరించారు కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని మొబైల్ ఫోన్లో వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. విడ్స్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పవన్ కుమార్, ప్రభాకర్ మాట్లాడుతూ బడ్జెట్ ప్లానింగ్ గురించి, నామిని విషయాల గురించి డిజిటల్ లావాదేవీలు గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.